





శనివారం 3-1-2026 | పేజీలు: 16

# రైతుకు న్యాయం జరిగే వరకూ వారి పక్షాన పోరాటం

**తక్షణమే రంగు మారిన పంట లను కొనుగోలు చేయాలి**

**మాజీ మంత్రి ఆదిలాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జోగు రామన్న**

**రైతులతో కలిసి రోడ్డుపై బై ఠా యింపు రాస్తారోకో ధర్నా**

12లో

# కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బోరం చు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 2, (ప్రజా జ్యోతి)**

నూతన సంవత్సరం 2026 సందరరేగా తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఆది లాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాని కలిసి హ ృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్ట ర్ కార్యాలయంలో వారికి పు ష్పగుచ్ఛమ్ అందజేసి శాలు వాతో సన్మానించి నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలిపా రు. ఈకార్యక్రమం లో సీనియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, అట్ల గోవర్ధన్ రెడ్డి,రెండ్ల రాజన్న, రావుల ప్రవీణ్,యు వజన కాంగ్రెస్ జిల్ ప్రధాన కా ర్యదర్శి వేముల నాగరాజు వే ముల, రంజిత్ రెడ్డి, అలీం, బు క కిరణ్ తదితరులు పాల్గొన్నా రు.



## అతివలకు ఆపదలో అండగా

# "ఆదిలాబాద్ షీ టీం"

- అదుతే ప్రద్రర్శన తో "ఆదిలాబాద్ షీ టీం" బృందం
- రాష్ట్రంలో మూడవ స్థానం, క్లస్టర్ - %X౨% స్థానంలో పది జిల్లా ల పరిధిలో ప్రథమ స్థానం
- సంవత్సరంలో 35 ఎఫ్ఐఆర్, 261 పెట్టి కేసులు నమోదు
- అతివలను అల్లరి చేసే ఆకతా యిల పని పట్టేందుకు అందు బాటులో "షీ టీం" అండ దండ
- సంవత్సరంలో 12 బాల్య వివాహాల నిలిపివేత
- జిల్లావ్యాప్తంగా 277 అవగాహ న కార్యక్రమాలు
- 290 గ్రామాల సందర్శన, 59 కౌన్సిలింగ్ లతో అభినంద నీయ ప్రద్రర్శన
- డయల్ 100 లేదా 871265 9953 నెంబర్ ద్వారా షీ టీం కు సంప్రదించవచ్చు : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్






**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 2, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ అతివలకు, మహి ళలకు,విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా ఆదిలాబాద్ షీ టీం బ ృందం అదుతేమైన ప్రదర్శన తో రాష్ట్రంలోనే మూడవ స్థా నంలో, క్లస్టర్ %×౨% లో మొదటి స్థానాన్ని సాధించి జిల్లా పోలీ సు కీర్తి ప్రతిష్టలను పెంచడంలో తన వంతు పాత్ర పోషిస్తూ ఉంది. శుక్రవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఎలాంటి

11లో

# అధ్యక్ష నేను ఉపాధి హామీ కూలిగా పని చేశా

**అసెంబ్లీలో తేల్చి చెప్పిన ఎమ్మెల్యే ఆదివాసి పోరు బిడ్డ వెడ్మ బొజ్జు పటేల్**

**కేంద్ర ప్రభుత్వం గాంధీ పేరు తొలగించిన పేద ప్రజలగుండెల్లో పదిలంగా ఉంటారు**



ఖానాపూర్ జనవరి 2 (ప్రజా జ్యోతి ) : అధ్యక్ష నిరుపేద కుటుంబానికి చెందిన తాను ఆదివాసి బిడ్డగా ఉపాధి హామీ పథకంలో కూలీగా పని చేశానని నిర్మల్ జిల్లా ఖానాపూర్ గిరిజన నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదివాసి పోరు బిడ్డవెడ్మ బొజ్జుపటేల్ శుక్రవారం జరిగిన తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా తేల్చి చెప్పారు.కేంద్ర ప్రభుత్వం ఎనర్జీఎస్ పథకాన్ని నీరుగార్చి రాష్ట్ర ప్రభుత్వం పై 40% బారం వేసి మాత్మ గాంధీ పేరు తొలగించడం పట్ల అసెంబ్లీలో స్పీకర్ అనుమతితో ఈ పథకంపై ప్రస్తావించారు ఉపాధి హామీ కూలిగా పని చేసిన నేను అసెంబ్లీలో ఈ పథకంపై మాట్లాడడం అద ృష్టంగా భావిస్తున్నాను అన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎనర్జీఎస్ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గాంధీ పేరు తీసివేసిన పేద ప్రజల గుండెల్లో ఆయన స్వాతంత్ర సమరయోధుడిగా శాంతి దూతగా ఇమిడి ఉన్నారన్నారు తాను చదువుకున్న రోజుల్లో నల్గొండ,చిట్యాల ప్రాంతాల్లో గల బత్తాయి తోటలకు యూరియా డిఏపి అమ్ముకునేవాడినని తమ తల్లిదండ్రులు బిడ్డ దూరప్రాంతాల్లో బ్రతుకుతెరువు కోసం కష్టపడడం కన్నా తమ ప్రాంతంలోనే గల మాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం కింద వారం రోజులపాటు కూలి పని దొరుకుతుందని వాకప్ చేయడంతో తిరిగి స్వంత గ్రామంలో తల్లిదండ్రులతో కలిసి కూలి పని చేశానని అవగతం చేసుకున్నారు అసెంబ్లీలో గల 119 మంది ఎమ్మెల్యేలలో ఎవరు పని చేశారు చేయలేదు కానీ తాను మాత్రం ఉపాధి కూలిగా ఈ స్థాయికి ఎదిగామన్నారు మాలాంటి నిరుపేదలకు ఎనర్జీ ఎస్ పథకం కడుపు నింపిందని గుర్తు చేశారు ఇలాంటి పేదలకు మేలు చేసిన ఉపాధి హామీ కూలి పథకాన్ని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ యూపీఏ చైర్మన్ సోనియా గాంధీ హయంలో ఏర్పాటు చేసిన దాన్ని పూర్తిస్థాయిలో మూసి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు ఈ పథకంపై ఆరా తీస్తున్న క్రమంలో తమ నియోజకవర్గంలోని ఐఏఎస్ అధికారులు పేదలకు అండగా ఉన్న ఈ పథకంపై అసెంబ్లీలో చర్చించాలని సూచించారని తెలిపారు పేద కుటుంబాలకు బాసటగా ఉన్న ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపుమాపడాన్ని వ్యతిరేకిస్తున్నామని తిరిగి రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి హెూదాలో పథకానికి మహాత్మా గాంధీ పేరును జోడిస్తామని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ఉపాధి హామీ కూలి స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగానని అసెంబ్లీలో వ్యక్తం చేశారు తనకు ఎన్ ఆర్ జి ఎస్ పై మాట్లాడే అవకాశం కల్పించిన శాసనసభ స్పీకర్ కు సభాసాక్షిగా క ృతజ్ఞతలు తెలిపారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు డా,,నరేష్ జాదవ్

ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 2, (ప్రజా జ్యోతి): హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రె స్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభా కాం క్షలు తెలిపారు.ఈ సందరరేగా ముఖ్యమంత్రి ని ఆదిలాబాద్ జిల్లా అభివ ృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు, మౌలిక స దుపాయాల విస్తరణతో పాటు జిల్లాకు సంబంధించిన పలు కీలక అంశాలు వివరించారు. ఆదిలాబాద్ జిల్లాను అన్ని రం గాల్లో అభివ ృద్ధి పథంలో ముం దుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్ర భుత్వం తీసుకుంటున్న చర్యల కు క ృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత సహకా రం అందించాలని డాక్టర్ నరేష్ జాదవ్ ముఖ్యమంత్రి ని కోరా రు.

# అటవీ అభివ ృద్ధి పనులను పరిశీలించిన జిల్లా అధికారు లు

ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 2, (ప్రజా జ్యోతి): బోథ్ అటవీ ప్రాంతంలో జరు గుతున్న పలు అభివ ృద్ధి పను లను జిల్లా అటవీశాఖ అధికా రులు పరిశీలించారు.బాసర సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ శరవా ణాన్, ఆదిలాబాద్ జిల్లా అట వీ అధికారి ప్రశాంత్ బాజీ రా వు పాటిల్ బోథ్ రేంజ్ పరిధి లోని అటవీ ప్రాంతంలో శుక్రవా రం విస్త ృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా శాఖ పరంగా చేపట్టిన పనులను పరిశీలిం చారు. వాటికి సంబంధించిన రి కార్డులను తనిఖీ చేశారు. ఈ సంవత్సరం నాటిన అవెన్యూ ప్లాంటేషన్ లను చూసి సిబ్బం ది తీసుకుంటున్న చర్యలు చా లా బాగున్నాయని కొనియాడా రు. అనంతరం పెద్దపులి సంచ రిస్తున్న ప్రాంతాన్ని పర్యవేక్షిం చారు. అటవీ, వన్యప్రాణి సం రక్షణ



కోసం బోథ్ అటవీ అధి కారులు చూపుతున్న శ్రద్ధపట్ల కొనియాడారు. వారి వెంట బో థ్ ఎఫ్ ఆర్ ఓ టి. ప్రణయ్, అ టవీ సిబ్బంది ఉన్నారు.

## లక్ష్మణ చాంద నూతన ఎస్సైగా ఎస్. శ్రావణి

లక్ష్మణ చాంద, జనవరి 2
(ప్రజా జ్యోతి): మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సై గా ఎస్. శ్రావణి శుక్రవారం రోజున పదవి బాధ్యతలు తీసుకున్నారు. అంతకు ముందు పనిచేసిన ఎస్సై జి శ్రీనివాస్ నిర్మల్ టౌన్ ఎస్ఐగా బదిలీ పై వెళ్ళారు.



# అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

ఉట్నూరు, జనవరి 2, (ప్రజా జ్యోతి):బరువుల గిరిజన గ్రామాలలో చేపడుతున్న అభివ ృద్ధి పనుల ను త్వరితగతిన పూర్తి చేయా లని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఆదేశించా రు. ప్రతీ వారం ఐటిడిఎ పరి ధిలో అమలవుతున్న అభివ ృ ద్ధి కార్యక్రమాల పురోగతిపై యువరాజ్ మర్మాట్ శు క్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో భాగం గా అన్ని శాఖల పనితీరును క్షు ణ?ంగా పరిశీలించి, ఐటిడిఎ ప రిధిలో చేపడుతున్న అభివ ృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా పూర్తి చేయా లని అధికారులకు ఆదేశించా రు. ప్రజావాణి ద్వారా అందు తున్న దరఖాస్తులపై సకాలం లో చర్యలు తీసుకొని సమస్య ల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదే విధంగా, ఏవైనా అక్రమ డిప్యు టేషన్లు ఉన్నట్లయితే వాటిని తక్షణమే రద్దు చేయాలని, గిరి జన సంక్షేమ శాఖ అధికారుల ను ఆదేశించారు. పిల్లలకు స ముచితమైన పౌష్టికాహారం అం దేలా అవసరమైన చర్యలు చే పట్టాలని, ఈ విషయంలో ఎ లాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అలాగే, ప్రతి వారం అభివృద్ధి పనుల పురో గతిపై సంబంధిత శాఖలు నివే దికలు సమర్పించాలని ఆయ న ఆదేశించారు.

# మాజీ సర్పంచ్ పెంటన్న ను పరామర్శించిన జాన్సన్ నాయ క్

సిరికొండ, జనవరి 2, (ప్రజా జ్యోతి): సిరికొండకు చెందిన మాజీ స ర్పంచ్ ఓరుగంటి పెంటన్న మా త ృమూర్తి ఇటీవల అనారోగ్యం తో మ ృతి చెందారు. ఈ విష యం తెలుసుకున్న ఖానాపూర్ ని యోజకవర్గ ఇన్చార్జి బుక్యా జాన్సన్ నాయక్ శుక్రవారం సి రికొండకు చేరుకొని మండల బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నా యకులు సిరికొండ గ్రామ మా జీ సర్పంచ్ ఒరగంటి పెంట న్న ను ఆయన కుటుంబ సభ్యు ల ను పరామర్శించారు. పెంటన్న తల్లి మ ృతి కి సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె చిత్ర పటా నికి పూ లమాలలు వేసి ఘనం గా ని వాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ సిరికొండ లో ని వారి నివాసానికి వెళ్ళి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరచి పెంట న్న ని వారి కుటుంబసభ్యుల ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు..ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని మోకాళ్లపై నిరసన

**మంచిర్యాల, 2, జనవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలో ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మోకాళ్లపై నిలుచుని నిరసన వ్యక్తం చేశారు . నాయకులు మాట్లాడుతూ, దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలేను కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోవడం అంటే ఇది బీసీ మహిళల పట్ల వివక్షగా భావిస్తున్నామన్నారు. మహిళలు వంటింటికే పరిమితమైన రోజుల్లో, మూఢ నమ్మకాలు రాజ్యమేలుతున్న కాలంలోనే మహిళలకు చదివేంటి అనే కాలంలోనే చదువుకొని ఉపాధ్యాయ వృత్తిని చేతబూని అణగారిన కులాలకు చదువు ప్రాముఖ్యతను చెప్పి అనేక పాఠశాలలను ప్రారంభించి చదువు చెప్పిన ధీరవనితకు కేంద్ర ప్రభుత్వం సరైన గుర్తింపు ఇవ్వాలంటే సావిత్రిబాయి జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలన్నారు . అలాగే భారతరత్న ప్రకటించి కేంద్ర సెక్రటేరియట్ లో సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు .



లేనిపక్షంలో సావిత్రిబాయి పూలేకు భారతరత్న సాధించేవరకు అదేవిధంగా కేంద్ర సెక్రటేరియట్ లో విగ్రహం ప్రతిష్టించేంతవరకు సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించేంతవరకు బీసీ మహిళలను చైతన్యం చేసి ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శాఖ పోరి భీమ్సేన్ ,రాష్ట్ర బీసీ నాయకులు గజెల్లి వెంకటయ్య, చంద్రగిరి చంద్రమౌళి, రాజన్న చారి,చెలిమల అంజయ్య ,కీర్తి బిక్షపతి, అంకం సతీష్, వేముల అశోక్, భీం రావ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖ కార్యాలయం లో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మంచిర్యాల, 2, జనవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా ఇరిగేషన్ శాఖ కార్యాలయం లో టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం మంచిర్యాల జిల్లా ఇరిగేషన్ శాఖ కార్యాలయం మంచిర్యాల లో టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు శ్రీ నాగుల గోపాల్ గారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి గారు విచ్చేయగా విశిష్ట అతిథులుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు విచేయగా జిల్లా ఇరిగేషన్ శాఖ కార్యాలయం లో మొత్తం 50 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వం తీసుకోవడం జరిగినది. తదుపరి టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు మరియు సభ్యులు కలిపి రెండు రోజుల లో మీ యూనిట్ లో ఉన్న అన్ని శాఖల ఉద్యోగులను కలుసుకొని సభ్యత్వం పూర్తిచేసి



రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని తెలిపారు . జిల్లాలోని ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్న టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటదన్నారు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరికీ నూతన సంవత్సరము పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు రోశయ్య ఇరిగేషన్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగికి మళ్లీ ఉద్యోగం!నిబంధనల ఉల్లంఘనపై తీవ్ర ఆరోపణలు



**మంచిర్యాలరూరల్ జనవరి02(ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణ తహసీల్దార్ కార్యాలయంలో గతంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసిన ఉద్యోగి కొంతకాలం క్రితమే రిటైర్ అయ్యారు. అయితే ఆశ్చర్యకరంగా,అదే కార్యాలయంలో మళ్లీ రికార్డు అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారని సమాచారం వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది.ప్రభుత్వ సేవా నిబంధనల ప్రకారం రిటైర్ అయిన ఉద్యోగిని తిరిగి విధుల్లోకి తీసుకోవడం కఠినంగా నియంత్రించబడిన అంశం. అలాంటప్పుడు జీవో నిబంధనలను పక్కనపెట్టి ఈ నియామకం ఎలా జరిగిందన్న ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి. ఈ వ్యవహారంలో తహసీల్దార్‌తో పాటు డిప్యూటీ తహసీల్దార్ పాత్రపై తీవ్ర అనుమానాలు



వ్యక్తమవుతున్నాయి. అధికార దుర్వినియోగం జరిగిందా, లేదా అంతర్గత ఒప్పందాలతో నిబంధనలను కాలరాస్తూ రిటైర్డ్ ఉద్యోగికి మళ్లీ అవకాశం కల్పించారా! అన్నదానిపై ప్రజలు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగావకాశాల కోసం ఎదురుచూస్తున్న యువతకు అన్యాయం చేస్తూ,రిటైర్డ్ ఉద్యోగిని తిరిగి నియమించడం వెనుక ఉన్న కారణాలను జిల్లా యంత్రాంగం తక్షణమే వెల్లడించాలని, అవసరమైతే విచారణ జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 2 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో డిగ్రీ కళాశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రుల నిర్మాణం చేపట్టి వైద్య సేవలను అందుబాటులో ఉంచుతుందని తెలిపారు. ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని తహసీల్దార్ మల్లికార్జున్ తో కలిసి సందర్శించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి త్వరగా జారీ చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విడిఏ సర్క్యులర్ ను ఇచ్చి ఆర్థిక నష్టం లేకుండా చూడాలి

**సికాఎయూ, సిఐటియు ప్రధాన కార్యదర్శి మందా.నరసింహా రావు**

**మంచిర్యాల, 2, జనవరి ( ప్రజా జ్యోతి):** సింగరేణిలో విడిఏ సర్క్యులర్ ఇచ్చి ఆర్థిక నష్టం లేకుండా చూడాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి మందా.నరసింహా రావు కోరారు . విడిఏ సర్కులర్ ను కోల్ ఇండియా మేనేజ్మెంట్ డిసెంబర్ 8న విడుదల చేసిందని, సింగరేణి యాజమాన్యం ప్రతిసారి కోల్ ఇండియా సర్క్యులర్ కు అనుగుణంగా సమయానికి సింగరేణిలో సర్క్యులర్ విడుదల చేస్తూ ఆలస్యం కాకుండా చూసేదని కానీ ఈసారి విడిఏ సర్క్యులర్ విడుదల చేయకపోవడం వల్ల సకాలంలో విడిఏ పెరుగుదల 2.4 శాతంను (21.2 నుండి 23.6) డిసెంబర్ నెల జీతంలో పేమెంటు అయ్యే అవకాశం లేదన్నారు . దీనివల్ల ఈనెల జీవతంలో పెరిగిన విడిఏ పేమెంట్ కాకుండా ఆర్థికంగా నష్టపోవటమే కాక ఈనెల దిగిపోయిన కార్మికులకు పెన్షన్, గ్రాడ్యుటీ లెక్కింపులో నష్టం జరుగుతుందన్నారు . దీనికి బాధ్యులు సింగరేణి మేనేజ్మెంట్. కావున వెంటనే విడిఏ సర్క్యులర్ ను విడుదల చేసి కార్మికులకు అర్థిక నష్టం జరగకుండా చూడాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు గా డిమాండ్ చేస్తున్నదన్నారు .

# ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య

- జిల్లా ం కుమార్ దీపక్



**మంచిర్యాల, 2, జనవరి ( ప్రజా జ్యోతి):** ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం క ృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని వేమనపల్లి మండలం నీల్వాయి లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులు, వంటశాలను మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్ర శాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిషా?తులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, భోజనశాల, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆహారం నాణ్యతలో ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక ద ృష్టి సారించాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు క ృషి చేయాలని తెలిపారు. ఈ సందరరేగా విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ టౌన్ అధ్యక్షుడిగా బొల్లి నరేష్



**రామక ృషా?పూర్, జనవరి 2 (ప్రజా జ్యోతి):** బహుజన సమాజ్ పార్టీ క్యాతనపల్లి మున్సిపాలిటీ,రామక ృషా?పూర్ టౌన్ అధ్యక్షునిగా బొల్లి నరేష్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ స్థానిక టాగూర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి బీఎస్పీ అభ్యర్థుల గెలుపుకు బలంగా క ృషి చేస్తానని అన్నారు.జోనల్ ఇంచార్జి కాదాసి రవీందర్,జిల్లా ఇంచార్జి నాగుల కిరణ్ బాబు,మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్,నాయకులు పాల్గొన్నారు.

# పెదపల్లి ఎం.పి గడ్డం వంశీ కృష? ను కలిసిన మంచిర్యాల నూతన డిసిసి అధ్యక్షులు

- మంచిర్యాల జిల్లాలో పార్టీ బలోపేతం పై చర్చలు



**మంచిర్యాల, 2, జనవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా నూతన డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి శుక్రవారం పెదపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ క ృష? ను మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందరరేగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందరరేగా ఇరువురు మంచిర్యాల జిల్లాలో పార్టీ బలోపేతం పై చర్చించారు.

# జిల్లా లోని రెవెన్యూ ఉద్యోగులందరూ నిరంతరాయంగా కష్టపడి భూభారతి అమలు చేయాలి

- రెవెన్యూ పథకాల అమలులో త రాష్టం లోనే మంచిర్యాల జిల్లా నెంబర్ వన్ స్థానంలో ఉండాలి
- జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ ) పి.చంద్రయ్య



**మంచిర్యాల, 2, జనవరి ( ప్రజా జ్యోతి):** జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ ) శ్రీ పి.చంద్రయ్య గారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా లోని రెవెన్యూ ఉద్యోగులందరూ నిరంతరాయంగా కష్టపడి భూభారతి అమలు చేయడం లోను , ఇతర రెవెన్యూ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం లో మంచిర్యాల జిల్లా నెంబర్ వన్ స్థానంలో ఉండెల క ృషి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ ) పి.చంద్రయ్య కోరారు . టీఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) ను , జిల్లా పశుసంవర్ధక అధికారికి టీఎన్జీవో జిల్లా కమిటీ శుక్రవారం కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి. చంద్రయ్య ను , జిల్లా పశుసంవర్ధక అధికారి ఈ.శంకర్ ను నూతన సంవత్సరానని పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందరరేగా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా తెలంగాణ రాష్ట్రం లోనే మంచిర్యాల జిల్లా భూభారతి , ఇతర రెవెన్యూ పథకాలలో మొదటి స్థానంలో ఉండడానికి ఉద్యోగులు అందరం నిరంతరం క ృషి చేయాలన్నారు . ఈ వేడుకలలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు , కోశాధికారి సతీష్ కుమార్ , ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , కేజియా రాణి , రాంకుమార్ , తిరుపతి , అంజయ్య , సంయుక్త కార్యదర్శి సునీత , ప్రభు , ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ కుమార్ , స్పోర్ట్స్ సెక్రటరీ అనురాగ్ , ప్రచార కార్యదర్శి యూసుఫ్ , మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ , కార్యదర్శి అజయ్ ప్రశాంత్ , మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ , లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సదానందం , మోసిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యుత్ ఆస్తికి నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు.

**జన్నారం,జనవరి2(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని కలమడుగు గోదావరి శివారులో జంగిలి కొమురయ్య మరియు మెరుగు కొండయ్య ల వ్యవసాయ భూములలో గల మూడు విద్యుత్ స్తంభాలు గుర్తుతెలియని వ్యక్తులు విరగొట్టారు. లైన్మెన్ వెంకటేశ్వర్లు విధుల్లో భాగంగా కనబడువు గ్రామంలో విధులు నిర్వహించగా వ్యవసాయ భూముల్లో గల మూడు విద్యుత్ స్తంభాలు విరగొట్టారని గుర్తించి విద్యుత్ శాఖ ఏఈ లచ్చనకు సమాచారం అందించగా కలముడు గ్రామానికి వెళ్లి విచారించగా ఎలుకూసి మహేష్ అనే రైతు రాత్రి సమయంలో ట్రాక్టర్ తో గుద్దినట్లు అక్కడ రైతులు తెలిపారు.ఆ ట్రాక్టర్ జక్కుల మధు కి చెందినదని పేర్కొన్నారు. ఈ సంఘటన ఉన్న సుమారు రూపాయలు 50,000 ప్రభుత్వ విద్యుత్ ఆస్తికి నష్టం వాటిల్లిందని, అంతేకాకుండా పంట కాలంలో రైతులకు విద్యుత్ సరఫరా కాక తీవ్ర నష్టం వాటిల్లిందని కావున ఇట్టి విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ విద్యుత్ ఆస్తికి నష్టం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా జన్నారం ఏఈ లచ్చన్న స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



# నందుప్పలో మిషన్ భగీరథ నీరు రోడ్డు పైకి ప్రవహించి ఇబ్బందులు

**ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ మండలం నందుప్ప గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా నింపిన నీరు రోడ్డు పైకి ప్రవహించడం వల్ల రోడ్డు నడవడం కష్టతరంగా మారింది. గ్రామవాసులు, గ్రామంలో సీసీ రోడ్లపై డ్రైనేజ్ సదుపాయం లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు అని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించకుండా, సైడ్ డ్రెన్స్‌లను క్లీన్ చేయకపోవడం వల్ల మిషన్ భగీరథ నీరు వృథాగా పోతోంది., గ్రామస్థులు తక్షణమే సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామస్థులు రోడ్డు నడవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇది పరిష్కారం కావాలని తక్షణమే అధికారులు స్పందించాలని ఆకాంక్షించారు.



# తగినంత సిబ్బందిని నియమించకపోవడంతో పనుల నిర్వహణ, ఉత్పత్తి, భద్రతపై ప్రతికూల ప్రభావం పడుతోంది

- ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు

**మంచిర్యాల, 2, జనవరి ( ప్రజా జ్యోతి):** సింగరేణి యాజమాన్యం తగినంత సిబ్బందిని నియమించకపోవడం కారణంగా పనుల నిర్వహణ, ఉత్పత్తి, భద్రతపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తెలిపారు .కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి ఓపెన్ కాస్ట్ గనిని శుక్రవారం ఐఎన్‌టీయూసీ నాయకులు సందర్శించారు ., సెక్రటరీ జనరల్ ఐఎన్‌టీయూసీ, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు, ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తో పాటు కేంద్ర ఉపాధ్యక్షులు గరిగ స్వామి, పి. తిరుపతి రాజు లు , ఓపెన్ కాస్ట్ పిట్ కార్యదర్శి ఓరం జగన్ నేత ృత్వంలో ఈ ఓపెన్ కాస్ట్ గనిని సందర్శించారు. సెకండ్ షిఫ్ట్ సమయం సాయంత్రం అక్కడి ఎలక్ట్రికల్ సూపర్వైజర్స్, టెక్నీషియన్స్, ఈపీ ఆపరేటర్స్, ఉద్యోగులు, కార్మికులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఆ గని కార్మికులు ప్రధాన సమస్యలను నాయకుల ద్రుశికి తీసుకు వచ్చారు . ఈపీ ఆపరేటర్ల కొరత కారణంగా ఉన్న ఆపరేటర్లపై అధిక పనిభారం పడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్‌లు, టెక్నీషియన్స్ తగినంతగా లేకపోవడం, అలాగే హెల్పర్స్ కొరత కారణంగా అనేక సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని వాపోయారు. క్లియర్ వేకెన్సీలు ఉన్నప్పటికీ. డిప్యుటేషన్‌పై నియమించిన టెక్నీషియన్లు,



ఉద్యోగులు మూడు నెలల అనంతరం తమ స్వంత గనులకు తిరిగి వెళ్లిపోవడం వలన మధ్యకాలంలో ఇబ్బందులు, ప్రమాదాలు పెరుగుతూ, భద్రతా చర్యలు కొరవడుతూ ఉత్పత్తి కుంటుపడుతోందని తెలిపారు. కాబట్టి వేకెన్సీల ప్రకారం శాశ్వత ఉద్యోగులను నియమించాలి అని డిమాండ్ చేశారు. కార్మికులు ఎనిమిది గంటలు ఏకధాటిగా పని చేయడం వలన అలసటకు గురై, శక్తి హీనులై ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున, మానవతా ద ృక్పథంతో షిఫ్ట్ మధ్యలో లంచ్ అవర్‌ను తప్పనిసరిగా కల్పించాలని కోరారు. ఈ కార్మికుల సమస్యలన్నింటినీ గని యాజమాన్య ద ృష్టికి ఐఎన్‌టీయూసీ నాయకులు తీసుకెళ్లి చర్చించారు . యాజమాన్యం సానుకూలంగా స్పందిచారని, త్వరలో కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పనిభారం తగ్గించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు జెట్టి శంకర్రావు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఓపెన్ కాస్ట్ నాయకులు, షిఫ్ట్ ప్రతినిధులు, టెక్నీషియన్లు, ఈపీ ఆపరేటర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మారిన ప్రభుత్వం!మరచిన సంక్షేమం!

**మంచిర్యాలరూరల్ జనవరి02(ప్రజాజ్యోతి):** తెలంగాణలో ప్రభుత్వాలు మారుతున్నాయి. రాజకీయాలు మారు తున్నాయి. కానీ మారకూడనిది ఒక్కటే ప్రజల సంక్షేమం.ఆ సంక్షేమానికే నేడు ప్రశ్నార్థకంగా మారింది ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ కిట్ పథకం పెట్టింది.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ఈపథకం ప్రభుత్వ మాతా-శిశు కేంద్రాల్లో ప్రసవించిన నిరుపేద గరిణీలకు16 వస్తువులు కలిగిన కేసీఆర్



కిట్ పథకం ద్వారా నవజాత శిశువు మరియు తల్లికి 16 ముఖ్యమైన వస్తువులు అందించారు.ఇవి ప్రసవం తర్వాత మూడు నెలల వరకు సరిపోతాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించే తల్లులకు ఈ కిట్ అందించబడుతుంది. కేసీఆర్ కిట్ లోని వస్తువులు ఈ కిట్ విలువ సుమారు 15 వేలు రూపాయలు ఉంటుందని అంచనా ఇందులో పరిశుభ్రత ఉత్పత్తులు మరియు దుస్తులు రెండూ ఉంటాయి.తల్లి మరియు బిడ్డ కోసం సబ్బులు,బేబీ ఆయిల్,బేబీ బెడ్/మెట్రెస్,దోమ తెర,శిశువుకు దుస్తులు, అమ్మకు చీరలు,హ్యాండ్‌బ్యాగ్,టవల్ మరియు నేప్కిన్లు,బేబీ పౌడర్, డైపర్లు, షాంపూ, పిల్లల కోసం బొమ్మలు అందించేవారు. అంతేకాకుండా భౌతిక కిట్‌తో పాటు, గరథారణ సమయంలో మరియు ప్రసవం తర్వాత జీతం కోల్పోవడాన్ని భర్తీ చేయడానికి ఈ పథకం తల్లికి వాయిదాలలో ?12,000 ఆర్థిక సహాయం అందిస్తుంది. నవజాత శిశువు ఆడపిల్ల అయితే అదనంగా ?1,000 అందించబ డుతుంది, దీనితో మొత్తం ?13,000 అవుతుంది. మాతా-శిశు ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెరగడానికి ఈ పథకం ఎంతగానో దోహదపడింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ స్వల్ప సీట్ల తేడాతో అధికారాన్ని కోల్పోయిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది.కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈపథకం అమలుపై స్పష్టమైన నిర?యం తీసుకోకపోవడం,వాస్తవంగా చెప్పాలంటే పథకాన్ని పక్కన పెట్టినట్టుగా వ్యవహరించడం వల్ల, లబ్ధిదారులైన నిరుపేద తల్లులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. కెసిఆర్ కిట్ అనేది కేవలం ఒక సంక్షేమ పథకం కాదు. అది పేద కుటుంబాలకు ఒక భరోసా. శిశువు పుట్టిన వెంటనే అవసరమైన వస్తువులు కొనుగోలు చేసే స్థోమత లేని కుటుంబాలకు ఇది ఒక పెద్ద సహాయం.ఈ పథకం నిలిచిపోవడంతో మళ్లీ పేద కుటుంబాలు అప్పులు చేసి ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతోంది. ప్రభుత్వం మారితే సంక్షేమ పథకాలు కూడా మారిపోవాలా అగ్రహిస్తున్నారు.సంక్షేమ పథకాలకు పార్టీ రంగు అంటించడం ప్రమాదకరమైన ధోరణి.మాతా%--%శిశు ఆరోగ్యం వంటి సున్నితమైన అంశాల్లో రాజకీయ లెక్కలు చేయడం సమాజానికి శ్రేయస్కరం కాదు. అవసరమైతే పథకానికి పేరు మార్చాలి, లోపాలను సరిదిద్దాలి, కానీ ప్రజలకు అందుతున్న సహాయాన్ని నిలిపివేయడం మాత్రం సమర్థనీయం కాదు.మంచిర్యాల పట్టణంలోని మాతశిశు కేంద్రం లో 3424 మంది గరిణీ స్త్రీలు ప్రసవించినట్లు తెలిసింది.వీరందరు కెసిఆర్ కిట్ పథకం ద్వారా లభించే సదుపాయాలు కోల్పోయారు.నేడు కెసిఆర్ కిట్ లబ్ధిదారులైన తల్లులు ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నారు.రాజకీయాలకతీతంగా ఈ పథకాన్ని పునఃప్రారంభించాలనే డిమాండ్ రోజు రోజుకు బలపడుతోంది. ప్రజా సంక్షేమం మాటల్లో కాదు,అమల్లో కనిపించాలి. లేదంటే ప్రజల విశ్వాసం కూడా పథకాలలాగే కనుమరుగవుతుంది.



# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా అవగాహన కార్యక్రమం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 02 ప్రజా జ్యోతి:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా శుక్రవారం ఆసిఫాబాద్ పట్టణంలోని తాటియ గార్డెన్స్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, మాత ృశ్రీ జూనియర్ కళాశాల, సోషల్ వెలోరే పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ నితికా పంత్, డీటీవో శంకర్ నాయక్‌తో పాటు ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందరరేగా అధికారులు విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను ఖచ్చితంగా అరికట్టవచ్చని తెలిపారు.

# తేజాపూర్‌లో పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

**వాంకిడి,నవంబర్ 02(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండల కేంద్రంలోని తేజాపూర్ గ్రామపంచాయతీలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య మేడం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందరరేగా తేజాపూర్ గ్రామ ఉప్ప సర్పంచ్ భాగ్యరని గారు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ ఎంతగానో ఉపయోగపడుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, పాల్గొని పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అలాగే గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంతో పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, రైతులకు ఆర్థిక నష్టం తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు.



# బాబాసాహెబ్ పుణ్యం తోనే పదవులు

### అన్ని వర్గాలను సమానంగా చూస్తూ అభివృద్ధికి బాటలు వేయాలి



**వాంకిడి,నవంబర్ 02(ప్రజాజ్యోతి ) :** భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్. ఇప్పుడు మనం పొందుతున్న పదవు లన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పుణ్యం తోనే దక్కుతున్నాయన్న విషయాన్ని మనం గుర్తు పెట్టుకొని అన్ని వర్గాల అభివ ృద్ధికి బాటలు వేయాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. శుక్రవారం ఇటీవల వాంకిడి సర్పంచ్ గా గెలుపొందిన చునార్కార్ సతీష్, వార్డ్ మెంబర్లు ఉప్రే విమల బాయి,దుర్గం సునీత లకు భారతీయ బౌద్ధ మహా సభ అంబేద్కర్ సంఘం సిద్ధార్థ యోజన సంఘం, రామ బాయి మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే ఈ పాలన వ్యవస్థ నడుస్తుందని ఆయన అన్నారు. సర్వతాభి వ ృద్ధికి పాటు పడుతూ సన్మాన గ్రహీత సర్పంచ్ సతీష్ తాను పదవిలో ఉన్నంతకాలం ఎటువంటి తారతమ్యం లేకుండా సర్వతాభివ ృద్ధికి పాటుపడతానని సన్మాన గ్రహీత మేజర్ గ్రామపంచాయతీ వాంకిడి సర్పంచ్ చునార్కర్ సతీష్ అన్నారు. నన్ను గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వార్డ్ మెంబర్లు,విమల బాయి, సునీత దుర్గే,లు మాట్లాడుతూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,భారతీయ బౌద్ధ మహా సభ అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉప అధ్యక్షుడు దుర్గం సునీల్, సమాజాధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, బౌద్ధ ఆచార్యులు వినయ్ బోధి, పాండు జిహాదే, విద్యాసాగర్, రమాబాయి మహిళా మండలి సభ్యులు రిటైర్డ్ సిడిపిఓ సరోజ, పుష్ప,నాయకులు దుర్గం హంసరాజ్ ,కోబ్రగడే విలాస్, జయంత్ కుమార్ ,రోషన్, అరుణ్, ప్రతాప్, రాకేష్, ఇంద్రజిత్, నాగ్ సేన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వార్షిక రుణ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సమన్వయంతో కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 2, జనవరి ( ప్రజా జ్యోతి):** జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ గల సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. చేతన్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ప్రశాంత్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ సురేష్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశంను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్-2025 వరకు పంట రుణాలకు 2 వేల 541 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 1 వెయి 45 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలకు గాను 922 కోట్ల రూపాయలకు గాను 323 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వ్యవసాయ రంగానికి 4 వేల 322 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 1 వెయి 572 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 1 వెయి 105 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 437 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 138 కోట్ల రూపాయలు లక్ష్యం 4.6 కోట్ల రూపాయలు, గ ృహనిర్మాణ రుణాల లక్ష్యం 269 కోట్ల రూపాయలకు గాను 34 కోట్ల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 5 వేల 936 కోట్ల రూపాయలకు గాను 2 వేల 81 కోట్ల రూపాయలు, ప్రాధాన్యేతర రంగాల క్రింద 1 వెయి 940 కోట్ల రూపాయలకు గాను 1 వెయి 256 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందన్నారు. ముద్ర రుణాల క్రింద 11 వేల 272 మందికి 125 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, 9 వేల 315 స్వయం సహాయక సంఘాలకు గాను 679 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 380 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద 212 మంది లబ్ధిదారులకు 2.07 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ పథకం క్రింద 3 లక్షల 15 వేల 486 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 24 వేల 389 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 3 లక్షల 28 వేల 275 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 39 వేల 20 మంది నమోదు చేసుకున్నారు. మంచిర్యాల జిల్లాకు చెందిన 105 మందికి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా శిక్షణ అందించడం జరిగిందని , కిసాన్ క్రెడిట్ కార్డు క్రింద చేపల పెంపకం కొరకు 9 మంది లబ్ధిదారులకు, పాడి పశువులకు గాను 96 మంది లబ్ధిదారులకు లబ్ది చేకూర్చడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ఆధారంగా అభివ ృద్ధి చెందే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రాధాన్యత రంగాలలో రుణాల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. చిరు వ్యాపారాలు, విద్య, గ ృహ రుణాలను వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన, అభివ ృద్ధిపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు వివరించాలని తెలిపారు. షెడ్యూల్ తెగల మహిళలకు పట్టు పరిశ్రమ నిర్వహణపై శిక్షణ అందించి ఉపాధి పొందే విధంగా ప్రోత్సహించాలని, వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు క ృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇదులవాడలో ఘనంగా చీరల పంపిణీ కార్యక్రమం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 02 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలం ఇదులవాడ గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సర్పంచ్ చిలుకూరి కళ్యాణి సతీష్ అధ్యక్షత వహించగా, ఇదులవాడ గ్రామపంచాయతీ పరిధిలోని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇదులవాడ గ్రామ అధ్యక్షుడు మారిశెట్టి క ృష?మూర్తి, ఏరాబోతు అశోక్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు, నాయకులు



**ఆసిఫాబాద్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మిని కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు గురువారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచులు, నాయకులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, సాకడ సర్పంచ్ తుంరం లచ్చు, మెట్టపిప్రి సర్పంచ్ కుడ్మేత కొద్దు, మాజీ సర్పంచులు కుడ్మేత సోము, తొడసం జగన్నాథరావు, ఉపసర్పంచ్ మడవి తుకారాం, కెరమెరి మాజీ ఉపసర్పంచ్ నిషార్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు కంబాల వినేష్, పెందోర్ శ్రీనివాస్, కుర్సంగా దందు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు

**రామకృష్ణా?పూర్, జనవరి 2 (ప్రజా జ్యోతి):** పట్టణ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎల్ భూమేష్ ను క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలవల శంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ రామిళ్ళ శ్రీనివాస్,ముఖ్య సలహాదారు సుభాష్, కోశాధికారి పరికిపండ్ల రాజు,ఉపాధ్యక్షులు రామిడి సాయి స ృజన్,ప్రచార కార్యదర్శి ఎలకటూరి నరేష్ పాల్గొన్నారు



# ప్రమాదాలకు దూరంగా ఉండాలి: జిల్లా ఎస్పీ నితికా పంత్



**ఆసిఫాబాద్, డిసెంబర్31 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, అప్రమత్తత లేకుండా ప్రవర్తించి విషాదాలకు దారి తీయకూడదని జిల్లా ఎస్పీ నితికా పంత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 31 సాయంత్రం నుండి జనవరి 01 ఉదయం వరకు జిల్లావ్యాప్తంగా వాహన తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్‌లు నిరంతరంగా నిర్వహించబడతాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది రేపు ఉదయం వరకు విధుల్లో అప్రమత్తంగా ఉంటారని, ప్రజల భద్రత మరియు రక్షణే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు. అనవసరమైన ప్రమాదాలకు గురికావద్దని, బాధ్యతా యుతంగా ప్రవర్తించాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున, ముందస్తు పోలీస్ అనుమతి లేకుండా డీజే సౌండ్స్,బహిరంగ సమావేశాలు, మీటింగ్స్,భారీ వేడుకలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన కార్యక్రమాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# దబ్బా గ్రామపంచాయతీలోసర్వసభ్యసమావేశం....సర్పంచ్ డొంగ్రే సంతోష్....

**చింతలమానేపల్లి.:జనవరి 02.(ప్రజాజ్యోతి)., ప్రతినిధి. :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం దబ్బా గ్రామంలో సర్పంచ్ డోంగ్రి సంతోష్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో గ్రామ పంచాయతీ కి సంబందించి నిరంతరం పారిశుద్ధం ఏర్పాట్లు, ప్రధాన రహదారి దుమ్ము లేకుండా గ్రామ పంచాయతీ కార్మికుల ద్వారా రోడ్లను శుభ్రం చేయటకోసం గ్రామ సభ తీర్మానం అనుసరించారు గ్రామ పంచాయతీ పరిధిలో పలు వార్డుల్లో వీధిదీపాలు విద్యుత్ స్తంభాలు సైడ్ డ్రైనేజీలు,సిసి రోడ్లు, నిరుపయోగంగా ఉన్న చేతి పంపులు,బావులు,మిషన్ భగీరథ పైప్ లైన్, విద్యా, వైద్యం, ఉపాధి హామీ వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలు విన్నవించినా సమస్యలను విన్న సర్పంచ్ డోంగ్రి సంతోష్ ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క సమస్యను తీర్చే విధంగా కృషి చేస్తానని పంచాయతీ ప్రజలకు హామీ ఇచ్చారు. దబ్బా గ్రామంలో కనివిని ఎరుగని రీతిలో ఎప్పుడు లేని విధంగా



ఓపికతో ప్రజల సమస్యలు వింటూ సమస్యలను తీర్చడానికి శ్రీకారం చుట్టిన గ్రామ సర్పంచ్ డోంగ్రి సంతోష్ ను స్థానిక ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ గ్రామ పంచాయతీ సమావేశంలో గ్రామ ఉపసర్పంచ్ తో పాటు, గ్రామ వార్డ్ సభ్యులు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ ఏ పి ఓ, పంచాయతీ కార్యదర్శి కృష్ణ? యాదవ్,పోలీస్ అధికారి దివాకర్ తో, పాటు వివిధ శాఖల అధికారులు వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో డివిజన్ ల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా హడావుడి

**మంచిర్యాల, 1, జనవరి ( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి హైదరాబాదు, అలాగే హైదరాబాదు పురపాలక పరిపాలన శాఖ సంచాలకల ఆదేశం ప్రకారం మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026 నిర్వహణ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల కార్పొరేషన్ లో డివిజన్లో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల కావడం తో ఈ కార్యాలయం సందిగా మారింది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 60 డివిజన్ ల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా అనగా ప్రజల లిస్టు ను కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ఉంచారు .దాంతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ సంబంధిత అధికార సిబ్బందిని కూడా వాటి వారి అనుమానాలను నివ ృత్తి చేయడనికి కమీషనర్ నియమించారు . దాంతో కాంగ్రెస్ , బిజెపి ,బిఆర్ఎస్ ,సిపిఐ తదితర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో , ప్రజలతో కార్యాలయం హడావుడిగా ,సందడిగా మారింది . ఇక్కడ గమ్మత్తు ఏమిటంటే మున్సిపల్ సాధారణ ఎన్నికల సందరేగా మంచిర్యాల కార్పొరేషన్ లోని ఆయా డివిజన్లో పోటీ చేయాలనుకున్న వివిధ పార్టీ నలకు చెందిన బడా,చోటా నాయకుల హడావుడే ఎక్కువగా కనిపించింది . ఎనుకంటే తాము పోటీ చేయాలనుకుంటున్న తమకు పరిచయం అలాగే సానిత్యము ఉన్న ఓటర్లు అనగా ప్రజల పేర్లు లిస్టు లో ఉన్నాయో లేవో అని తనిఖీ చేసుకుంటున్నారు . అలాంటి వారి లిస్టును కూడా తయారు చేసుకునే పనిలో బిజీ అయ్యారు . గురువారం (1 వ తేది) నుంచి మున్సిపల్ కార్యాలయాల్లో అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు . అభ్యంతరాల అనంతరం తుది ఓటర్ల జాబితా ఈ నెల 10 న విడుదల చేయబడుతుంది . తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలోని 117 మున్సిపాలిటీలు 6 మున్సిపల్ కార్పొరేషన్లు అయిన మంచిర్యాల, కొత్తగూడెం, కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, రామగుండం కు సంబంధించి పోలింగ్ స్టేషన్ వారీ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను విడుదల చేసింది.

**కాంగ్రెస్ పార్టీ నాయకుల జోష్ ...**

కాగా రాష్ట్రము లో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉండటం తో అలాగే మంచిర్యాల జిల్లాలో ఉన్న మూడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎం ఎల్ ఎ లు ఉండటం తో ఈ కాంగ్రెస్ పార్టీ నాయకుల జోష్ పెరిగింది . ఈ సందరేగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో తమదే గెలుపు గా భావిస్తూ కార్యకర్తలను ఎన్నికల వైపు మరలిస్తున్నారు .మున్సిపల్ ఎన్నికలు జరుగబోతున్న సందరేగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఇతర కాంగ్రెస్ నాయకులు తమ తమ ప్రాంతాలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ వారీ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను జాగ్రత్తగా పరిశీలించి, ఏవైనా తప్పులు లేదా లోపాలు ఉన్నట్లయితే నిర్దేశిత గడువు లోపల అభ్యంతరాలు తెలియజేయవలసిందిగా కోరుతున్నామన్నారు విడుదలైన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ వోటర్ లిస్ట్ లో మంచిర్యాల, నస్పూర్ ఓట్లు కలవడం అలాగే ఇతర ఏమైనా సవరణలు ఉంటే మంచిర్యాల మున్సిపల్

# సుగుణక్క హైదరాబాద్‌లో రాష్ట్ర నేతలతో భేటీ, కాంగ్రెస్ బలోపేతంపై చర్చ



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 02 ప్రజా జ్యోతి ::** ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల చైర్మన్ నగరిగారి ప్రీతం, కరీంనగర్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ సత్తు మల్లేష్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నేతలను శాలువాలతో సన్మానం చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భేటీలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలు, రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలు, అలాగే జిల్లాలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై విస్తృతంగా చర్చ జరిగింది. సుగుణక్క ఆ ప్రధాన నేతలతో కాంగ్రెస్ పార్టీని ఆసిఫాబాద్ జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు సూచనలు, సలహాలు అందించాలని కోరారు.

# కే.కే ఓ.సీ.పీ పై హెచ్.ఎం.ఎస్ గేట్ మీటింగ్..



**మందమర్రి, జనవరి 02(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా కేకే 2 ప్రాజెక్ట్ గని పై హెచ్ఎంఎస్ నాయకులు బెడ్డల విజయ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం ఉదయం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ ముందుగా యూనియన్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల కార్మికులకు అండగా ఉన్న యూనియన్ హెచ్ఎంఎస్ మాత్రమే అని అన్నారు. కే.కే ఓసీపీ లోని కార్మికులకు హెచ్.ఆర్.ఏ వచ్చేంతవరకు తమ పోరాటం ఆగదని అన్నారు. మహిళ కార్మికుల కోసం వారి హక్కుల కోసం నిలిచిన హెచ్ఎంఎస్.లో మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో చేరుతున్నారని శుక్రవారం యూనియన్ లో చేరిన మహిళల కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్ వెల్డి సుదర్శన్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి, భువన చంద్ర, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, సెక్రటరీ అశోక్, కేకే ఓసీపీ పిట్ సెక్రటరీ మౌనిక, ఫుల్లూరి మహేష్, దుర్గం రామ్ చెందర్, రతన్ సింగ్, సంతోష్, ప్రదీప్, అశోక్, బెడ్డల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకంతో నిరుపేద కుటుంబానికి సొంతిల్లు

**కాగజ్ నగర్ రూరల్: జనవరి 02(ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపాలిటీ వార్డు నంబర్ 22లో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇంటికి శుక్రవారం ముగ్గు కార్యక్రమం నిర్వహించారు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ (జి ప్లస్ వన్) నిర్మాణంతో ఈ ఇల్లు పూర్తి కావడంతో గృహ యజమాని వాయిదా బేగం కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డు తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శరత్ ముదిరాజ్, ఏ, వన్ ఎలక్ట్రానిక్స్ తాయరు, సర్వేయర్‌లకు వాయిదా బేగం చిరు సన్మానం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవుతున్న ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు కలగడం, కొద్దిపాటి భూమి ఉన్న పేదలకు జి ప్లస్ వన్ ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# స్టేట్ ఎక్సెన్స్ పాఠశాలలో పరివర్తన్-నాయకత్వ రూపాంతర శిక్షణ కార్యక్రమం.

**జన్నారం,జనవరి2(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలోని స్టేట్ ఎక్సెన్స్ పాఠశాలలో స్టేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పరివర్తన్- నాయకత్వ రూపాంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వికసిద్ భారత సాధనకు తమ వంతు సహకారంగా స్కూల్ ఎంపవర్మెంట్ అండ్ అడ్వాన్స్ మెంట్ నెట్వర్క్ వ్యవస్థాపకులు మరియు స్టేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కరోజు ఈ నాయకత్వ శిక్షణ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం, స ృజనాత్మకత, సామర్థ్యం మరియు విలువలతో కూడిన యువతను తీర్చిదిద్దాలనే భారతదేశ జాతీయ విజన్ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా పాఠశాల నాయకత్వాన్ని సమన్వయం చేయాలనే ఉద్దేశంతో రూపకల్పన చేయబడింది. ఇలాంటి యువత, విజనరీ పాఠశాల నాయకుల చేతులలోనే రూపుదిద్దుకుంటారని స్పష్టంగా తెలియజేస్తూ, కోర్ ఐడియాలజీ మరియు స్పష్టమైన దూరద ృష్టి ఆధారంగా శాశ్వతమైన విద్యాసంస్థలను నిర్మించడంపై ఈ సదస్సు ప్రధానంగా ద ృష్టి సారించింది. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన సుమారు 30 మంది పాఠశాల కరస్పాండెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, కొత్త సంవత్సరాన్ని కొత్త ఆలోచనలు, స్పష్టమైన దిశ, మరియు ఆత్మపరిశీలన ద్వారా ఏర్పడిన వ్యక్తిగత సంకల్పాలతో ప్రారంభించారు. భైంసా, నిర్మల్ జిల్లా వెధ%శీ% గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డా. సత్యపు శ్రీనివాస్ రెడ్డి గారు ఈ కార్యక్రమానికి సహ-సదస్సు నిర్వాహకుడిగా వ్యవహరించి, దైనందిన నాయకత్వ క్రమశిక్షణలపై ప్రభావవంతమైన శిక్షణ అందించారు. ద ృష్టిని రోజువారీ కార్యాచరణగా ఎలా మారుస్తారనే అంశాన్ని ఆయన స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చిన స్టేట్ ఎక్సలెన్స్ స్కూల్, జన్నారం విజనరీ పాఠశాలల నూతన నెట్వర్క్కు ఆరంభ వేదికగా నిలిచి, దేశ నిర్మాణంలో విద్య పాత్రను మరింత బలపరిచే కేంద్రంగా అవతరించింది. పరివర్తన్ కార్యక్రమం, కేవలం కొత్త సంవత్సర ఆరంభాన్ని మాత్రమే కాకుండా, వికసిత్ భారత్ సాధనలో భాగస్వాములైన పాఠశాల నాయకుల సమిష్టి నాయకత్వ ప్రయాణానికి శ్రీకారంగా నిలిచింది.

# అందవెల్లిలో గ్రామ నర్సరీ, పరిశీలన

**కాగజ్ నగర్ రూరల్: జనవరి 02 (ప్రజా జ్యోతి) :** కాగజ్‌నగర్ మండలం అందవెల్లి గ్రామపంచాయతీలో నర్సరీని ఎంపీడీఓ ఉజ్వల్ కుమార్, ఏపీవో చంద్రశేఖర్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీ అభివ ృద్ధి, మొక్కల సంరక్షణ, పచ్చదనం పెంపుపై గ్రామ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాన్ని పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఎంపీడీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధనుర్కార్ కవిత (రాజేందర్), పంచాయతీ సెక్రెటరీ ప్రణీత, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీఓ ఉజ్వల్ కుమార్, సర్పంచ్ కవిత గ్రామంలో అంగన్వాడి కేంద్రం మరియు గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి అనువైన స్థల సేకరణపై పరిశీలన చేసి, స్థానికులతో చర్చించారు. గ్రామాభివ ృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని నిర?యించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, అభివ ృద్ధి పనులను వేగవంతం చేయడంలో సర్పంచ్ కవిత%--%రాజేందర్ తీసుకుంటున్న చొరవ



అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు ఎంపీడీఓ ఉజ్వల్ కుమార్ నిరంతరం పర్యవేక్షణ చేస్తుండటం గ్రామాభివ ృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**కాగజ్‌నగర్ రూరల్: జనవరి 02 (ప్రజా జ్యోతి):** కొమురం భీం జియా కాగజ్ నగర్ మున్సిపల్ కార్మికులకు గత 12 రోజులుగా ఐదు నెలల పెండింగ్ జీతాలు, ఈఎస్ఐ%--%పిఎఫ్ బకాయిలు చెల్లించాలంటూ నిరవధిక సమ్మె చేస్తున్న కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మె నివారణకు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జిల్లా కలెక్టర్‌కు సోమవారం మెమోరాండం సమర్పించారు. మున్సిపల్ కార్మికుల సమ్మె కారణంగా పట్టణం చెత్తాచెదారంతో నిండిపోయి పరిశుభ్రత దెబ్బతిందని, అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం పెరిగిందని, త్రాగునీటి సరఫరాలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ ద ృష్టికి తీసుకువచ్చారు. కార్మికులకు నెల తరబడి జీతాలు, ఈఎస్ఐ%--%పిఎఫ్ బకాయిలు చెల్లించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే ప్రభుత్వ ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, పెండింగ్ జీతాలు, ఈఎస్ఐ బకాయిలు చెల్లించి సమ్మె



విరమింపజేయడానికి క ృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు కోనేరు కోనప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ విభాగం జిల్లా నాయకులు అంబాల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ?

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 02 ప్రజా జ్యోతి :** ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని రెబ్బెన ఎస్సై వెంకటక ృష? అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు శుక్రవారం రెబ్బెన పోలీస్ స్టేషన్ పరిధిలోని గోలేటి గ్రామంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలతో కలిసి ద్విచక్ర వాహనాల బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటక ృష? మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్లనే చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. హెల్మెట్ వినియోగం ఎంత ముఖ్యమో ప్రతి వాహనదారుడు గుర్తించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన పిలుపునిచ్చారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**కాగజ్ నగర్ రూరల్ : జనవరి 02 (ప్రజా జ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పాలనాధికారి కార్యాలయంలో శుక్రవారం సూర్య దినపత్రిక యొక్క నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి మరియు జిల్లా పౌర సంబంధాల అధికారి డీపీఆర్ఓ సంపత్ కుమార్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ, సమాజాన్ని చైతన్యపరచడంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజలకు నిత్యం నిజమైన సమాచారం అందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల దాకా తీసుకెళ్లడంలో మీడియా ముఖ్య భూమిక పోషిస్తోందని పేర్కొన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్ ప్రజలకు ఉపయోగకరమైన సమాచారంతో పాటు విలువైన సందేశాలను అందిస్తుందని తెలిపారు. డీపీఆర్ఓ సంపత్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ పాలనకు దిశానిర్దేశం చేస్తున్నారని అభినందించారు. ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం క ృషి చేస్తున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా జిల్లా అధికారులకు క ృతజ్ఞతలు తెలియజేశారు.



## సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించాలి: గుర్నూలే నారాయణ



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 02 ప్రజా జ్యోతి:** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని గుర్నూలే నారాయణ విజ్ఞప్తి చేశారు. జనవరి 3న జరిగే సావిత్రిబాయి పూలే 195వ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నుంచి అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న నేపథ్యంలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో జయంతి వేడుకలు ఘనంగా జరగాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే మరియు భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేలు స్త్రీ విద్య, సామాజిక న్యాయం కోసం ఎనలేని క ృషి చేసిన మహోన్నత వ్యక్తులని తెలిపారు. వారి సేవలను స్మరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలల్లో మహాత్మ జ్యోతిరావు పూలే, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలేల చిత్రపటాలను ఏర్పాటు చేయాలని సంబంధిత యాజమాన్యాలను కోరారు. విద్యార్థుల్లో సామాజిక స్ప ృహ, సమానత్వ భావన పెంపొందించేందుకు పూలే దంపతుల ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉపన్యాసాలు, వ్యాస రచన, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించి వారి ఆశయాలను యువతకు చేరవేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో ఈ జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

# అదిలాబాద్ సోయా రైతులు ఆదుకోండి



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 2, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ సోయా రైతు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నా రని, వారిని తక్షణమే ఆదుకో వా ల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ విజ్ఞప్తి చేశారు. అదిలాబాద్ ఎమ్మెల్యే, బీజె ఎ ల్పీ ఉపనేత పాయల్ శంకర్ శుక్రవారం ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డికి ఒక వినతి పత్రం అందజేశారు.ఆదిలాబాద్ ని యోజకవర్గంలో సోయాబీన్ రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆయన వాపోయారు. ప్రస్తుత వానా కాలం సీజన్‌లో సుమారు 6,200 మంది రైతుల నుంచి 1.64 లక్షల క్వింటాళ్ల సోయా బీన్ మాత్రమే కొనుగోలు చేశా రని, గత ఏడాది 3.40 లక్షల క్వింటాళ్లతో పోలిస్తే ఇది చాలా తక్కువ అని అన్నారు. సోయా కోత దశలో కురిసిన నిరంతర వర్షాల కారణంగా సోయాబీన్ పంట రంగు మారిందని,రంగు మారిన సోయాబీన్‌ను ఎఫ్ ఎ క్యూ నిబంధనల పేరుతో తిర స్కరించడం వల్ల రైతులు నష్ట పోతున్నారని అన్నారు. ఎమ్మె స్పీ కింద రంగు మారిన సోయా బీన్ ను కూడా కొనుగోలు చే యాలని, ప్రభుత్వం ప్రత్యేక స డలింపులు ఇవ్వాల్సిన అవస రం ఉందని అన్నారు. కొను గో లు లక్ష్యాలు పూర్తయ్యాయనే కారణంతో పలు కేంద్రాల్లో సో యాబీన్ కొనుగోలు నిలిపి వే శారని, దీని వల్ల రైతులు దళా రులకు తక్కువ ధరకు పంట అమ్ముకునే పరిస్థితి ఏర్పడు తోందని పేర్కొన్నారు. రైతుల ను ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జోక్యం చేసుకోవాలని ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శం కర్ విజ్ఞప్తి చేశారు.మిగిలిన సో యాబీన్ మొత్తాన్ని ప్రభుత్వ మే కొనుగోలు చేయాలని, రై తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఇది రైతుల ప్రయోజనాల కోసం చేసిన ప్ర జాప్రతినిధి వినతి అని ఎమ్మె ల్యే స్పష్టం చేశారు.

# అంకితాభావంతో పని చేసి గ్రా మాలను అభివృద్ధి చేయండి

**సిరికొండ మండలం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లను సన్మానించిన అధికారులు**

**సిరికొండ, జనవరి 2,( ప్రజా జ్యోతి):** కొత్తగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్ లు అంకితా భా వంతో పనిచేయాలని, సర్పంచ్ లు అందరూ యువకులే అ యినందున ఉత్సాహంగా పని చేసి గ్రామాల అభివ ృద్ధికి పా టు పడాలని, ప్రజల మనుసు ను గెలుచు కోవాలని పలువు రు మండల స్థాయి అధికారు లు సూచించారు. శుక్రవారం సి రికొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలం లో ఇటీవల జరిగిన గ్రామపంచా యతీ ఎన్నికల్లో విజయం సా ధించిన సర్పంచ్, ఉప సర్పంచ్ లను శాలువాలు కప్పి అధికా రులు సన్మా నించి సత్కరించా రు. ఈ కార్యక్రమం లో మండ ల పరిధి లోని 19 గ్రామ పంచా యతీ ల సర్పంచ్ లు, ఉప స ర్పంచ్ లు పాల్గొన్నారు. సన్మా నం చేసి న వారిలో సిరికొండ తహసిల్దార్ తుకారాం, ఎంపిడి ఓ, ఎంపి వో, తదితరులు ఉన్నారు.





# వావుదం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి02 ప్రజా జ్యోతి:** వావుదం గ్రామంలో మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోరెంగ జుగాదిరావు ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోరెంగ జుగాదిరావు మాట్లాడుతూ, పేద మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా గ్రామ పంచాయతీ క ృషి చేస్తోందని తెలిపారు. మహిళల ఆర్థిక భద్రత, గౌరవాన్ని పెంపొందించడమే ఇందిరమ్మ చీరల పంపిణీ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు మడవి లక్ష్మన్, గిరిజబాయి, తిర్మన్ రావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి, గ్రామ పంచాయతీ ప్రతినిధులకు క ృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని గ్రామ ప్రతినిధులు తెలిపారు.

## మంచిర్యాల పట్టణంలో రెండు రోజులపాటు మంచినీటి సరఫరా ఉండద

**మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్**

**మంచిర్యాల, 2, జనవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలో ఈనెల 3 4 తేదీలలో రెండు రోజులపాటు మంచిర్యాల పట్టణంలో మంచినీటి సరఫరా ఉండదని మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంచి మంచిర్యాల నగరపాలక సంస్థ లో లక్ష్మీ టాకీస్ నుంచి హైటెక్ సిటీ వాటర్ ట్యాంక్ వరకు మంచినీటి సరఫరా చేసే జి ఆర్ పి పైప్ లైన్ స్థానంలో కొత్తగా డిఐ పైపు లైన్లు వేస్తున్నందున రెండు రోజుల పాటు మంచి నీటి సరఫరా ఉండదని ఆయన వివరించారు. కావున పట్టణ ప్రజలు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన మాజీ ఎంపీ సోయం

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 2, (ప్రజా జ్యోతి) :** మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూరావు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను శుక్రవారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం శాలువాలు, బొకే లు కాకుండా నిరుపేద వి ద్యార్థులకు ఉపయోగపడేల నోట్ బుక్ లు, పెన్నులు, అంద జేశారు. సోయం వెంట ఇచ్చో డ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జల్లె జాకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కేపెల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



## మూడు విడిసిలపై కేసులు నమోదు



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 2, (ప్రజా జ్యోతి) :** విడిసిల ఏర్పాటు చేసి చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవడం రా జ్యాంగ విరుద్ధమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదే శాల మేరకు శుక్రవారం రూరల్ సర్కిల్ పరిధిలోని తలమడు గు పోలీస్ స్టేషన్ లో అక్రమ వ సూళ్లకు పాల్పడుతున్న మూ డు గ్రామాల వీడిసిలపై మూ డు కేసులను నమోదు చేస్తు న్నట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎ ల్ జీవన్ రెడ్డి తెలిపారు. తల మడుగు మండలం కుచులా పూర్ గ్రామంలో బెల్ట్ షాపు ను వేలం ద్వారా 4,60,000/- పా డి అందులో 30,000 వసూలు చేసి మిగతా డబ్బులకై బెల్ట్ షాపు యజమానిని బెదిరించ గా బెల్ట్ షాపు యజమాని ఫి ర్యాదు మేరకు వీడిసి నిర్వాహ కులైనా ఎన్ శ్రీనివాస్ దారట్ల జనార్ధన్ లను అరెస్టు చేయ డం జరిగిందని గంగారెడ్డి అనే వ్యక్తి పరారీలో ఉన్నట్టు తెలి పారు. సాయిలింగి గ్రామం లో బెల్ట్ షాపు నిర్వాహకుని ఒక లక్ష 60 వేల రూపాయలకు వీడిసి సభ్యులు దౌర్జన్యానికి పాల్పడగా ముగ్గురిపై కేసు న మోదు చేయడం జరిగింద న్నా రు.పల్లి (బి) గ్రామంలో దేవాల య నిర్మాణానికి బెల్టు షాపు యజమాని వద్ద 2,40,000 వీ డిసి సభ్యులు వేలంపాట నిర్వ హించి అందులో 1,20,000 వసూలు చేసి మిగిలిన వాటికై బెల్ట్ షాపు యజమానిని బెది రించగా అతని ఫిర్యాదు మేర కు వీడీసీ సభ్యులపై కేసు నమోదు అయిందని తెలిపారు. గ్రామ అభివ ృద్ధి పేరుతో వేలం పాట లు నిర్వహిస్తున్న విడిసి నిర్వాహకులపై, వీడీసీల ద్వా రా డబ్బులు వసూలు చేసే వా రిపై, గ్రామాలలో బెల్ట్ షాపు లు, ఇసుక తరలింపు,తాడి షా ప్స్, ఆలయ నిర్మాణానికి డ బ్బులు వసూలు చేస్తే చట్ట రీ త్యా చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కె ఫణిదర్, తల మడుగు ఎస్ఐ డి. రాధిక సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## నూతన ప్రజాప్రతినిధులను సన్మానించిన తిమ్మాపూర్ గ్రామస్తులు





**సిరికొండ, జనవరి 2, (ప్రజా జ్యోతి):** సిరికొండ మండలం రిమ్మ గ్రా మపంచాయతీ పరిధిలోని తి మ్మాపూర్ గ్రామ పెద్దలు హీరా లాల్ పటేల్ మహాజన్ అశోక్, దేవారి గంగారాం ఆహ్వానం మే రకు తిమ్మాపూర్ గ్రామంలో జి ల్లా సార్ మేడి, తోడసం అమ ృ త్ రావుకి రిమ్మ నూతనంగా గె లుపొందిన సర్పంచ్ జంగు భా య్ బండుపటేల్, ఉప సర్పం చ్ సూదాం, సిరికొండ నూత నంగా గెలుపొందిన సర్పంచ్ బొద్దు దత్తాత్రీ, ఉప సర్పంచ్ తోకల రాజు వార్డు సభ్యులు షే క్ ఇమామ్ లకి మర్యాద పూ ర్వకంగా పిలిపించి ఆదివాసి సాంప్రదాయం ప్రకారం సార్ మేడి తోడుసం అమ ృత్ రావు, తోపాటు సిరికొండ సర్పంచ్, ఉ ప సర్పంచ్ పాలక వర్గానికి ఘ నంగా శాలువాల తో సన్మానం చేసి మిఠాయిలు తినిపించా రు. ఈ సన్మానం కార్యక్రమం లో తిమ్మాపూర్, పటేల్, హీర లాల్, మహాజన్, అశోక్, దేవ రి గంగారం, మాజీ ఎం పీపీ పేందూర్ అమ ృత్ రావు, రిమ్మ మాజీ సర్పంచ్ పెందూరు అని ల్ కుమార్, షేక్ ఆలం, గురు మూర్తి, సత్యనారాయణ పం చాయతీ సెక్రెటరీ సాయి క ృష్?, గేడం సీతారాం, సిడాంరాము, కొట్నాక్ బండు, మెస్రం జగదీ ష్, మడావి బాపూరావు, వినో ద్, కోసే రావు, నాగరావ్, ప్రవీ ణ్ నాగరావ్, కోసేరావు,లింగు, నాగరావు, చిక్రం మహేష్, సీ డాం గణేష్, సీడం దేవరావు, సిడాం లక్ష్మణ్, దోక్రా మహిళా సంఘాలు తిమ్మాపూర్ గ్రామ స్తులు పాల్గొన్నా రు.

## కార్మిక శాఖ మంత్రివర్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి గారిని కలిసిన ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారు బిబిజిల్లా అభివృద్ధిపై వినతి పత్రం సమర్పణ





ఈరోజు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల,గనులు %డ% భూగర్ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు గౌరవ డా. నరేష్ జాదవ్ గారు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన సమగ్ర అభివ ృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విస్త ృతంగా చర్చ జరిగింది. జిల్లాలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల అభివ ృద్ధి, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి సమర్థవంతంగా చేరేలా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి గారికి వివరించారు. అదేవిధంగా జిల్లాలో చేపట్టవలసిన కీలక అభివ ృద్ధి పనులు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా తీసుకోవాల్సిన నిర?యాలపై వినతిపత్రాన్ని మంత్రి గారికి అందజేశారు. ఈ వినతిపత్రాన్ని మంత్రి గారు స్వీకరించి, జిల్లాకు సంబంధించిన అంశాలపై సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన మేరకు ప్రభుత్వం తరపున తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారితో పాటు అల్లూరి సంజీవరెడ్డి ఉన్నారు.



## అభివృద్ధి కి సహకరించండి

**కొకస్ మన్నూర్ సర్పంచ్ శమీం భాను**

**ఇచ్చోడ ఎంపీడీవో కు శాలువా తో సన్మానం**

**ఇచ్చోడ, జనవరి 2, (ప్రజా జ్యోతి):** కొత్తగా ఎన్నికైన సర్పంచ్ గా ప్రజల ఆకాంక్షను, ఆశయాల ను వమ్ము చేయ కుండా తాను అభివ ృద్ధికి పాటు పడతానని, గ్రామపంచాయతీని అన్ని రకా లుగా అభివ ృద్ధి పరిచేందుకు సహకరించాలని ఇచ్చోడ మం డలం కొకస్ మన్నూర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ శమీం బాను కోరారు. శుక్రవా రం ఇచ్చోడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరే ష్ ను కోకస్ మన్నూర్ గ్రామ సర్పంచ్ శమీం భాను, ఉప స ర్పంచ్ కామ్రే విష?, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్య క్షులు పట్ల గోవర్ధన్ లతో కలిసి శాలువాతో సన్మానించారు.

## విడీసీ ల ఏర్పాటు రాజ్యాంగ విరుద్ధం

**విడిసి ల అక్రమాల పై కఠిన చ ర్యలు తప్పవు**

**చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే**

**విడిసిల అక్రమ వసూళ్లకు దం దా లకు సెటి ల్మెంట్లకు అవకా శాలు లేవు**

**ప్రజలు వీడీసీల వల్ల ఎలాంటి సమస్యలు ఉన్న ప్రభుత్వయం త్రాంగాన్ని సంప్రదించాలి**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 2, (ప్రజా జ్యోతి):** గ్రామ అభివ ృద్ధి కమిటీలు ప్ర జలకు భారంగా, ప్రజల వద్ద న్యాయస్థానాన్ని ప్రభుత్వయం త్రాంగాన్ని సంప్రదించకుండా గ్రామ అభివ ృద్ధి పేరుతో వసూ లు చేయడం చట్ట వ్యతిరేకమ ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. గ్రామ అభివ ృద్ధి పేరుట అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారంగా కేసులు నమో దు చేయబడతాయని, అందు లో భాగంగానే గత సంవత్సరం పలు కేసులను నమోదు చేయ డం జరిగింది అని తెలిపారు. గ్రామాలలో బెల్ట్ షాపులను, క ల్లు దుకాణాలను, ఇసుక త వ్వకాలకు అనధికారికంగా అ నుమతులు ఇవ్వడం వీడీసీల కు అర్హతలు లేవని స్పష్టం చే శారు. వారి అనుమతితో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్వ హించే వారిపై, విడీసీలపై కేసు లు నమోదు చేయబడతాయ ని హెచ్చరించారు. ఎవరైనా గ్రా మ అభివ ృద్ధి వలన ఇబ్బందు లు ఎదుర్కొనే వారు దగ్గరలో ఉన్న తమ పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని, భవిష్యత్తులో అసాంఘిక కార్యకలాపాలకు ఎలాంటి బహిష్కరణలకు వ సూళ్లకు, దందాలకు వీడీసీలు పాల్పడిన యెడల కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు తప్పవని తెలియజేశారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలి

**జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రితేష్ రాథోడ్**



**ఖానాపూర్ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి ) :** రానున్న రోజుల్లో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేయాలని నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితీష్ రాథోడ్ అన్నారు బుధవారం ఖానాపూర్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సమావేశం నిర్వహించారు పార్టీ కార్యకర్తలు ఎంత ఏకమై అభ్యర్థుల గెలుపులకు కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్ జిల్లా ప్రధానకార్యదర్శి రవీందర్ రెడ్డి, మాదిరే శ్రీను, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, మహిళా మోర్చా నాయకురాలు బొప్పరపు సత్యవతి గోలి మాధవీలత సీనియర్ నాయకులు అనిల్ రావు కొండవేణి రమేష్ దాసరి శ్రీనుమేకల నరసయ్య,సుధాకర్ శ్రవణ్,నారాయణ, అజయ్, సందీప్, ప్రశాంత్,అసం సాయి, అన్నపెన్న శేఖర్,పంబల ప్రశాంత్,భీమన్న, మహేష్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు అనంతరం మున్సిపాలిటీ ఎన్నికల్లో అడ్డదారిన గెలిచేందుకు అడ్డదరణ నమోదు చేసుకున్న వారి ఓటు హక్కునుగుర్తించి ఓటర్ జాబితా నుంచి తొలగించాలని ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ కు వినతి పత్రం అందజేశారు

# అతివలకు ఆపదలో అండగా "ఆదిలాబాద్ షీ టీం"



అత్యవసర సమయంలోనైనా, మహిళల కు ఆపద, ఆకతాయిల వల్ల ఇబ్బందులు, వేధింపులు, బాల్యవివాహాలకై, బస్టాండ్ లో, రైల్వేస్టేషన్ లలో వికృతి చష్టాలపై నిరర్యంగా ఆదిలా బాద్ షీ టీం బృందాన్ని సంప్ర దించవచ్చని జిల్లా ఎస్పీ తెలి పారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ షీ టీం బృంద సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ సంవత్సరం కార్యచరణల పై పలు సూచనలు చేశారు. ఈ సందరరేగా షి టీం సభ్యు లను ప్రత్యేకంగా అభినందిం చారు. రాష్ట్రంలోనే అన్ని జిల్లా లు, కమిషనరేట్ల పరిధిలో ని ర్వహించే షీ టీం సభ్యుల నివే దికలో నవంబర్ నెలలో ఆది లాబాద్ జిల్లా షీ టీం బృందం రాష్ట్రంలో మూడవ స్థానాన్ని, క్లస్టర్ ఫోర్ పరిధిలో గల పది జిల్లాల నివేదికలో మొదటి స్థానాన్ని సంపాదించి అదుతే మైన ప్రదర్శనను సాధించింది. ఈ సంవత్సరం ఆదిలాబాద్ షీ టీం బృందం 30 ఎఫ్ఐఆర్ కే సులను, 261 ఈ పెట్టి కేసుల ను నమోదు చేసి ఆకతాయిలా ఆగడాలకు అడ్డుకట్ట వేయడం జరిగింది. ముఖ్యంగా 290 గ్రా మాలను సందర్శించి మహిళ లకు విద్యార్థినులకు మహిళల పట్ల జరుగు నేరాలు, అఘా యిత్యాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, ఫోక్సు చట్టాలపై అవగా హన కల్పించారు. అదేవిధంగా పాఠశాలలు కళాశాలలను సం దర్శించి ప్రత్యేకంగా విద్యార్థుల కు బాలికల పట్ల జరుగు నేరా లు, బాల్యవివాహాలు వాటిపై 277 అవగాహన కార్యక్రమాల ను నిర్వహించారు. ముఖ్యంగా షీ టీం అవగాహనతో ఈ సంవ త్సరం 12 బాల్యవివాహాలను నిలిపివేయడం జరిగిందని తె లిపారు. ఆకతాయిలను పట్టు కొని 59 కౌన్సిలింగ్ కార్యక్రమా ల ద్వారా వారిని సన్మార్గంలో ప్రయాణించాలని, వారి కి మం చి, చెడులపై చట్టంపై అవగా హన కల్పించారు. మహిళలు ఎలాంటి అత్యవసర పరిస్థితు ల్లోనైనా డయల్ 100 లేదా ఆ దిలాబాద్ షీ టీం బృందం 8712659953 నెంబర్ కి సం ప్రదించి సహాయాన్ని పొందవ చ్చని హామీ ఇచ్చారు. ఈ కా ర్యక్రమంలో ఆదిలాబాద్ షీ టీం బృంద సభ్యులు ఎఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణి శ్రీ, కానిస్టేబుళ్ళు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# భూమి పత్రాలు నకిలీ చేసి అ క్రమంగా స్థలం ఆక్రమించేందు కు యత్నించిన వ్యక్తి అరెస్ట్

**మావల, జనవరి 2, (ప్రజా జ్యోతి):** మావల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ భూమి పత్రాలను నకి లీ చేసి, మహిళకు కేటాయించి న నివాస స్థలాన్ని అక్రమంగా ఆక్రమించేందుకు యత్నించిన వ్యక్తిని మావల పోలీసులు అరెస్ట్ చేసినట్లు మావల సర్కి ల్ ఇన్‌స్పెక్టర్ కర్ర స్వామి తెలి పారు.భుక్తాపూర్ కి చెందిన పో లవేని గంగుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబ డింది. ఫిర్యాదుదారికి 2013 సంవత్సరంలో ఆదిలాబాద్ తహసీల్దార్ ద్వారా మావల గ్రామ పరిధిలోని సర్వేనం.170 లో ప్లాట్ నం.1226 చట్టబద్ధం గా కేటాయించబడింది. ఆమె బేస్‌మెంట్ స్థాయి వరకు ని ర్మాణం చేపట్టిన అనంతరం, నిందితుడు రాళ్లబండి సృజన్ (28) అనే వ్యక్తి అక్రమంగా స్థ లంలోకి ప్రవేశించి నిర్మాణాన్ని ధ్వంసం చేసి, నకిలీ పట్టా పత్రా లతో తనదేనని చెప్పినట్లు ఫి ర్యాదులో పేర్కొన్నారు. నింది తుడు 31-03-2013 తేదీతో వెనుకబడిన (బ్యాక్‌డేటెడ్) నకిలీ పత్రాలు చూపిస్తూ ఫిర్యా దుదారిని బెదిరించినట్లు దర్యా ప్తులో తేలింది. ఆర్టీఐ ద్వారా పరిశీలించగా, ప్రభుత్వ రికార్డు ల ప్రకారం ఆ స్థలం పూర్తిగా ఫి ర్యాదుదారికే కేటాయించబడిన ట్లు నిర్ధారణ అయింది. విచార ణ అనంతరం మావల సీఐ కర్ర స్వామి ఆధ్వర్యంలో శు క్రవారం నిందితుడిని అరెస్ట్ చేశారు. అతనిపై ఐపీసీ సెక్షన్లు 420 (మోసం), 467, 468 (నకిలీ ప త్రాల తయారీ), 447 (అక్రమ ప్రవేశం) కింద కేసు నమోదు చేశారు. నకిలీ పత్రాల తయారీ లో పాత్ర ఉన్నట్లు అనుమాని స్తున్న ఓ రిటైర్డ్ తహసీల్దార్ ప్ర స్తుతం పరారీలో ఉన్నాడని తెలిపారు. భూమి పత్రాలపై అనుమానం ఉంటే తప్పనిసరిగా ఆర్టీఐ ద్వారా తహసీల్దార్ కార్యాల యంలో పరిశీలించాలి. కేటా యించిన స్థలాలను తరచుగా సందర్శిస్తూ భౌతిక స్వాధీనాన్ని నిర్ధారించుకోవాలి. వెనుక బడి న తేదీలతో చూపించే పత్రాల విషయంలో అప్రమత్తంగా ఉం డాలి. అక్రమ ప్రవేశాలు, బెది రింపులు ఎదురైతే వెంటనే స మీప పోలీస్ స్టేషన్‌కు సమాచా రం ఇవ్వాలి.భూ ఆక్రమణలు, నకిలీ పత్రాల తయారీ వంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని మావ ల సీఐ కర్ర స్వామి హెచ్చరిం చారు.



# అంగరంగ వైభవంగా గోదాదేవి గాజుల పూజ

**నిర్మల్, జనవరి 02 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రం లోని బాలాజీ వాడలో ఉన్న అతి పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (దేవరకోట) దేవాలయంలో అంగరంగ వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం గోదాదేవి అష్టోత్తర గాజుల పూజ నిర్వహించారు .ఈ సందరరేగా తిరుమల తిరుపతి అల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు తిరుప్పావై ప్రవచకులు రామ కన్నన్ ఆధ్వర్యంలో మహిళలు ప్రీతికరమైన గోదాదేవికి గాజుల పూజ నిర్వహించారు. రామ కన్నన్ మాట్లాడుతూ విషు? మూర్తికి అత్యంత ప్రీతికరమైన గోదాదేవి అమ్మవారిని గాజులతో అలంకరించి భక్తుల సౌభాగ్యానికి గుర్తుగా భావించి గాజులను భక్తులకు ప్రసాదంగా పంచారు. అమ్మవారి పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు నవీన్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, చైర్మన్ ఆమెడ. శ్రీనివాస్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# నార్కోటిక్ జాగిలం రొమాతో పట్టణంలో తనిఖీలు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 2, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పట్టణంలోని ధన్గ ర్ మెహెలా కు చెందిన సాహెల్ అహ్మద్ అనే నిందితుని వద్ద గంజాయి లభించిందని ఈ మె రకు ఆయనపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు వన్ టౌ న్ సిఐ బి.సునీల్ కుమార్ తె లిపారు.గంజాయి నిర్మూల నకై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చే స్తున్న వేళ ఆదిలాబాద్ పట్ట ణంలో నార్కోటిక్ జాగిలం రొ మాతో తనిఖీలు నిర్వహించగా ధన్గర్ మెహెల్లా కు చెందిన షా హిల్ అహ్మద్ వద్ద గంజాయి ఉండడంతో, రోమా గుర్తించి అతన్నీ అడ్డుకోవడం జరిగింది. దీంతో ఆదిలాబాద్ ఒకటో పట్ట ణ పోలీస్ స్టేషన్ కు తరలించి నిందితునిపై కేసు నమోదు చే సి అరెస్టు చేయడం జరిగిందని సీఐ బి సునీల్ కుమార్ తెలి పారు. గంజాయి సేవించినా, రవాణా చేసినా, పండించినా వ్యాపారం చేసిన వారిపై చర్య లు తప్పవని హెచ్చరించారు. గంజాయి రహిత జిల్లాగా ఆది లాబాద్ ను రూపొందించ డా నికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగనా థ్, రోమా జాగిలం హ్యాండ్లర్ రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ పోరుకు రంగం సిద్ధం




**ఖానాపూర్ జనవరి 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పురపాలక సంఘాల మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు ఖానాపూర్ లో మండల తహసిల్దార్ సుజాత రెడ్డి ఆధ్వర్యంలో డిటి మంజుల మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఎం పి వో రత్నా కర్ రావు లతో పాటు బిఆర్ ఓల సమావేశం ఇటీవల నిర్వహించారు ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్థాయి నుండి మండల రెవెన్యూ అధికారుల వరకు పట్టణాల్లో గల ఓటర్ లిస్ట్ లను సవరణ చేసే దిశలో ఇప్పటినుంచే కసరత్తు ప్రారంభించారు వివిధ పార్టీ నాయకులు పట్టణాల్లో దొంగ ఓట్లను నమోదు చేసుకున్నారని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ ఆధ్వర్యంలో ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం గమనార్హం.దీంతోపాటు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం తమకు సమీపమైన వార్డులలో ఓట్లు నమోదు చేయించుకున్నారని బాహటంగా ఆరోపణలు ఉన్నాయి దీంతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టమైన ఆదేశాల మేరకు పట్టణాల్లోని ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలంటూ ఆయా స్థాయి మండల రెవెన్యూ అధికారులతో పాటు బిఎల్ఓ లకు ఆదేశాలను జారీచేసినట్లు తెలిసింది అయితే ఈ అక్రమ ఓటర్ల నమోదులో తమ సమీప బంధువులను అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు గెలుపే ధ్యేయంగా కొంతమంది బిఎల్ఓ లను అధికారులను అడ్డ పెట్టుకొని వార్డుల్లో ఓట్లు నమోదు చేసుకున్నారని బిజెపి టిఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు నిర్మల్ జిల్లాలోని నిర్మల్,ఖానాపూర్,భైంసా మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు ఓటర్ లిస్టుల సవరణతోపాటు ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు బ్యాలెట్ బాక్స్ తదితర వాటిపై తల మునకలై ఉన్నారు గత స్థానిక సంస్థలైన సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలకు గడువు ఎక్కువ విధించకుండా కేవలం 20 రోజుల లోపే మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించగా ఈ మున్సిపాలిటీ ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారో నని సందిగ్ధంలో అధికారులు ఉన్నారు.

# రైతుకు న్యాయం జరిగే వరకూ వారి పక్షాన పోరాటం

**దిలాబాద్ బ్యూరో, జనవరి 2, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు న్యాయం చేసే వరకు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు ఆందోళనలు చేపడుతూనే ఉంటామని రైతు పక్షాన ఎంతటి పోరాటనికైనా వెనుకాడబోమని మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు డు జోగు రామన్న హెచ్చరించా రు. రైతులు కష్టపడి పండించి న పంటలను కొనుగోలు చే యాలని రంగు మారిన పంట లను సైతం కొనుగోలు చేయా లని, ప్రక ృతి వైపరీత్యాల వల్ల పంటలు రంగు మారి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఇది జాతీయ విపత్తుగా గుర్తించి రంగు మారిన పంటలను కూ డా కొనుగోలు చేయాలని ఆ యన డిమాండ్ చేశారు. రైతు లకు న్యాయం చేయలేక ఎంపీ ఎమ్మెల్యేలు రంగులు మారు స్తూ తిరుగుతున్నారు, సోయా రంగు మారితే కొనుగోలు ఆపు తున్నారా అని మాజీ మంత్రి జోగు రామన్న గాటుగా స్పం దించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు రైతులకు న్యాయం చే యలేక రంగులు మారుస్తూ , తీర్నో మాట మార్చుతూ త ప్పించుకు తిరుకుతున్నార ని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు.తక్షణం రైతులు పం డించిన పంటలకు న్యాయం చె య్యాలని డిమాండ్ చేస్తూ శుక్ర వారం బేలా, జైనద్ జాతీయ రహదారి పై బైఠాయించి రాస్తా రోఖో, ధర్నా రైతులతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా జో గు రామన్న మాట్లాడుతూ రం గు మారిన సోయా లో నాణ్య త తగ్గ కున్నా, మోసపూరిత మాటలతో రైతులకు తీవ్ర అ న్యాయం చేస్తు న్నారన్నారు. శాస్త్రవేత్తలతో పరిశోధనలు చేసి గ్రేడ్ వారీగా సోయాలను కొనుగోలు చేయాల్సిన బాధ్య త ప్రభుత్వం పై ఉందన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని రైతులు పండించిన పంటలు మహా రా ష్ట్రలో గ్రేడ్ వన్ గా కొనుగోలు చేస్తుంటే ఆదిలాబాద్ లో పం టలను తిరస్కరించడం,రైతుల ఆత్మహత్యను ప్రోత్సహించడం కాదా అని మండిపడ్డారు. సీ ఎం, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఇంచార్జీ మంత్రి జూపెల్లి ఆది లాబాద్ జిల్లా పర్యటన కు వ చ్చి పోయిన రైతాంగాన్ని ప ట్టించు కోకపోవడం, ఇది కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వల నిర్లక్ష్యం స్ప ష్టం అవుతుందని అన్నారు. తడిసిన ధాన్యం సాకుతో రైతు లను ఇబ్బందికి గురి చేస్తుంద ని అన్నారు. ఎం పీ, ఎమ్మెల్యే రైతుల పక్షాన నిలవకుండా కాంగ్రెస్ ప్రభుత్వాకి మద్దతుగా




దారుగా నిలవడం సిగ్గు మాలి న చర్య అని నిలదీశారు.పం టలను కొనుగోలు చేసేంత వర కు బి ఆర్ ఎస్ పార్టీ రైతుల ప క్షాన ఆందోళన కర్యక్రమాలను కొనసాగిస్తూనే ఉంటుందని ప్ర భుత్వాలను హెచ్చరించారు. ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్లను ము ట్టడిని చేస్తామని హెచ్చరించా రు. రైతులకు అన్యాయం జరు గుతుంటే కాంగ్రెస్, బిజెపి నా యకులు పదవులను అనుభ విస్తే అర్థం లేదని, రైతుల పక్షా న వారి పదవులకు రాజీనా మా చేసేందుకు ముందుకు రా వాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో, మాజీ గ్రంథాలయ చై ర్మెన్ రౌతు మనోహార్, యాసం నర్సింగరావు, మార్చెట్టి గోవర్ధ న్, మెట్టు ప్రహ్లాద్, లింగారెడ్డి, సతీష్ పవర్, గణేష్ యాదవ్, ప్రమోద్ రెడ్డి,సంతోష్,బట్టు సతీష్, సర్పంచులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ను సన్మానించిన పార్డి ( బి ) సర్పంచ్

**అదిలాబాద్ టౌన్ జనవరి (ప్రజాజ్యోతి ):** పార్డీ బి గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన ఆత్రం శ్యాంసుందర్ శుక్రవారం సాత్నాల మండలం బీజేపీ జడ్పిటిసి ఇన్చార్జి పోతురాజు రమేష్ తో కలిసి తహసిల్దార్ రాథోడ్ రామరావు ను కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువా తో సన్మానించడం జరిగింది. గ్రామ సమస్యలను వివరించారు. తాహసిల్దార్ ఏవైనా సమస్యలు ఉన్న ప్రభుత్వ ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెక సంఘం అధ్యక్షులు దొడ అశోక్, జిడ్డి రాజు, గట్టి పప్పుల భూమన్న,కుంచాల సంజీవ్, మంచాల ప్రసాద్, గట్టి కొప్పుల పోశెట్టి, పోతారాజ్ రవి పాల్గొన్నారు.

# ఇద్దరు జర్నలిస్టులపై కేసు నమోదు

- బ్లాక్మెయిలింగ్ పాల్పడి, డబ్బులు వసూలు చేసిన ఇద్దరు జర్నలిస్టు ల పై కేసు నమోదు, అరెస్ట్
- గేమింగ్ యాక్ట్ లో నిందితులుగా ఉన్న వారి వద్ద, వార్త రాకుండా ఉండడానికి డబ్బులు వసూలు.
- రూ 6000 డిమాండ్, 5200 వసూలు, బెదిరింపులకు పాల్పడిన నిందితులు
- చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరూ సమానమే
- బెదిరింపులు, ఎక్స్టార్షన్, చేసే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిక
- బోథ్ సిఐ డి గురుస్వామి




**బోథ్, జనవరి 2 (ప్రజా జ్యోతి):**

**నిందితుల వివరాలు**

1) తూము సూర్యం 2) మల్లెపూల గంగన్న. బోథ్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం బోథ్ పట్టణంలో గత నెల 25వ తారీఖున గేమింగ్ యాక్ట్ లో పట్టుబడ్డ నిందితుల వివరాలు వార్తాపత్రికలలో రాకుండా ఉండటానికి బాధితుని వద్ద ఆరువేల రూపాయలను డిమాండ్ చేసి 5200 వసూలు చేసి మిగిలిన వాటికై బెదిరింపులకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని బోథ్ సిఐ డి గురుస్వామి తెలిపారు. బాధితుడు షేక్ అలీ ఫిర్యాదు మేరకు బోత్ పోలీస్ స్టేషన్ నందు %ంవప 308 (5) తీ/ష% 3(5) తో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. చట్టం ద ృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని ఎవరైనా బెదిరింపులకు ఎక్స్టాషన్కు బ్లాక్ మెయిలింగ్ పాల్పడితే అధికార దుర్వినియోగియానికి పాల్పడితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్సై శ్రీ సాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మా నం



**సిరికొండ, జనవరి 2, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ముదిరాజ్ యువత అధ్యక్షులు గా నియ మితులు అయిన కంచం లక్ష్మ న్ ముదిరాజ్ ని శుక్రవారం స్థా నిక గ్రామ పంచాయతీ కార్యా లయంలో ఘనంగా సన్మానిం చారు. సిరికొండ సర్పంచ్ బొ డ్డు దత్తు, ఉప సర్పంచ్ తో కల రాజు, వార్డ్ మెంబెర్స్ షేక్ ఇ మామ్, కస్బె రామారావు, ము క్రం, కంచం లక్ష్మన్ ను శాలు వాలు కప్పి సన్మానించారు. రా బోయే రోజులలో ఉన్నత శిఖ రాలు చేరు కోవాలని ఆ కాంక్షి స్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, షేక్ అ లాం, రషీద్, గురుమూర్తి, స త్యనారాయణ, ఎల్లయ్య, పెద్ద బాపు, బొడ్డు లస్మన్న,కిష్టయ్య, ఆశ్రఫ్, జవుల్, సత్యనారాయ ణ, లక్ష్మణ్, శ్రీనివాస్, అన్సార్, రాజు, రమేష్, నరసింహ గ్రా మస్తులు పాల్గొన్నారు.